

సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేయాలి

మహబూబ్ నగర్ : సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకురావాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి అన్నారు. ఆదివారం జరుగు ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి కోరారు. శనివారం స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో జరిగిన సమావేశంలో పెన్షన్ కానిస్టేషనల్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. నేడు జరగబోయే పెన్షన్ కాన్సిట్యూషనల్ ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై ఎర్ర సత్యం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి ర్యాలీని ముగించేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రాఘవేంద్ర రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఆంజనేయులు అచల జమీరుద్దీన్ సరస్వతమ్మ రియాజ్ శ్రీనివాసులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బీఆరెఎస్‌లో చేరికలు



జడ్చర్ల : మండలంలోని పెద్దఅదిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పార్టీ మారు తున్నట్లు పేర్కొన్నారు. పెద్దాదిరాల గ్రామానికి చెందిన దాదాపు పది మంది కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, రఘుపతిరెడ్డి, జంగయ్య, పార్టీలో చేరినవారు ఉపేందర్ రెడ్డి,సుదర్శన్. కుందన్,వెంకటేష్. గలయ్య తరిష్,కృష్ణయ్య, చంద్రయ్య, రమేష్, కౌసిక్, చింటూ బాలయ్య పాల్గొన్నారు.

యురేనియం వెలికితీత ఆలోచనను కేంద్రం విరమించుకోవాలి

- నల్లమల్ల అడవులను అప్పజెప్పడం కోసం కేంద్రం కుట్ర
- పర్యావరణాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం పన్నగం
- పర్యావరణ రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యురేనియం వెలికితీత ఆలోచనను కేంద్రం విరమించుకోవాలని పర్యావరణ రాష్ట్ర నాయకులు డీజీ నరసింహారావు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఉప్పునుంతల, తిరుమలపురం గ్రామాల్లో ప్రజా సంఘాల బృందం పర్యటించారు. సందర్భంగా డిజి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పర్యావరణం దెబ్బతింటుందని అడుగులు నాశనమయ్యే పరిస్థితి ఉన్నదని దీనితో ఆక్సిజన్ కాలుష్యం ప్రజలందరికీ నష్టం చేకూర్చే విధానాలు తీసుకురావద్దన్నారు. ఇప్పటికి నల్లమల్ల ప్రాంతంలో అనేక రకాల వృక్ష సంపద, అటవీ సంపద, గనులు, ఖనిజాలు విలువైనటువంటివి ఈ ప్రాంతంలో ఉన్నాయన్నారు. కొందరి లాభాల కోసం ప్రజా సంపదను ధ్వంసం చేయడం మంచిది కాదన్నారు.ఇప్పటికే ఇతర దేశాల్లో యురేనియం తవ్వకాన్ని ఆపారని దానివల్ల వచ్చే నష్టంని గుర్తించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడాలంటే యురేనియం తీయాలని ఆలోచన బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దాన్ని వ్యతిరేకించాలన్నారు.



అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ గతంలో యురేనియం తీయడాన్ని నిరసిస్తూ ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తే అది ఆగిందని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం మళ్లీ బిజెపి దానికి తెరపైకి తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని ఆదాని, అంబానీలకు అప్పజెప్పే కుట్ర చేస్తున్నదన్నారు. ఇదే నిజమైతే నల్లమల్ల ప్రాంతంలో బీజేపీని బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఇప్పటికీ ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తించే విధంగా బిజెపి ఎంపీ లక్ష్మణ్ చేయడం.చేసిన వ్యాఖ్యానాలను తీవ్రంగా ఖండించారు. దేశంలో ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తూ రిజర్వేషన్లు కాకుండా ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న బిజెపిని తరిమిగొట్టాలని వారు అన్నారు ఈ ప్రాంతంలో బిజెపికి ఒక్కరు కూడా ఓటు వేయకూడదని వచ్చినటువంటి వాళ్లను నిలదీయాలని ఇది ప్రజా సంపదను కాపాడుకోవాలన్నారు. లక్ష్మణ్ మాట్లాడిన వాక్యాల పైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. లేనిచో ప్రజల్లో చైతన్యం చేస్తూ బిజెపిపై తిరగబడాలని వారు కోరారు.

గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ... నల్లమల్ల ప్రాంతం అంటే రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ పరిధికి వస్తున్నదని ఇక్కడ గిరిజనులకు ఈ ప్రాంత ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించబడ్డాయని వాటిని తుంగలో తొక్కి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి కనిజ సంపదను ఆదానికి అప్పజెప్పడం మంచిది కాదన్నారు. ఇది రాజ్యాంగాన్ని విరుద్ధమని వారు అన్నారు. ఈ ప్రాంతంలో ఏ పని చేసిన గ్రామసభ ఆమోదం తర్వాతనే చేయాల్సి ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మానాయక్, రాష్ట్ర నాయకులు ఎల్ దేశా నాయక్ గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ,బాల్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలస్వామి ఆంజనేయులు. రాజగోపాల్, వి మునిలాల్ ధర్మా నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- నారాయణపేట



నారాయణపేట పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. దీనిలో దాదాపు 20 మంది చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు. నారాయణపేటలో 1972 నుంచి 1982 మధ్య ప్రాథమిక వైదిక పాఠశాల,యూపీఎస్ సికిలేగేరి పాఠశాలలో చదువుకున్నారు.47 ఏండ్ల తరువాత కలుసుకున్న వీరు, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దీనిలో కొంతమంది టీచర్లు, ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారు ఉన్నారు. తమ చదువు, ఉద్యోగ ప్రస్థానం, కుటుంబ విషయాలు ఈ సమ్మేళనంలో అందరితో పంచుకున్నారు. ఆనాడు బాల్యంలో జరిగిన కొన్ని సంఘటనలను చెప్పుకొని సరదాగా గడిపారు. తర్వాత జ్ఞాపికలను అందుకున్నారు. వీరిలో బిఎస్ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ వై మహేష్ కుమార్, సీనియర్ పాత్రికేయుడు బాలకిషన్ రావు, కేంద్రీయ విద్యాలయలో పీజీటిగా పని చేస్తున్న రాఘవేంద్ర గుప్తా, ప్రభుత్వ టీచర్లుగా పనిచేస్తున్న శశికళ, శంకరమ్మ, రేవతి, నాగలక్ష్మి, ఆర్టీసీ లో పనిచేస్తున్న సునీత, విద్యాసంస్థ నిర్వహిస్తున్న డివివి ప్రసాద్ రెడ్డి ఉన్నారు. సిసిఐ మార్కెటింగ్ అధికారి పి. వెంకట్ రాములు, సహకార శాఖ అధికారి నాగార్జున, వ్యాపారవేత్తలు లకంసీ పటేల్, హనుమంతరావు, గోవిందరావు, రవీందర్, చంద్రకాంత్ , సీతా రాములు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను తరచుగా నిర్వహించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సిసిఐ మార్కెటింగ్ అధికారి పసువుల వెంకట్ రాములు సీనియర్ పాత్రికేయుడు బాలకిషన్ రావుని శాలువాతో సత్కరించారు. మహిళా మిత్రులకు చిరు కానుకగా చీరలను అందించారు.

రంజాన్ పర్వదిన లుంబినిలో ఇఫ్తార్ వితరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రంజాన్ మాసాని పురస్కరించు కొని స్థానిక టీచర్స్ కాలనీ లోని లుంబిని హైస్కూల్‌లో శనివారం ఇఫ్తార్ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఫలాల పంపిణీ లుంబిని హైస్కూల్, సమ ధర్మ ప్రచార పరిషత్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంజాన్ పర్వదిన ప్రాశస్త్యాన్ని వక్తలు ఉపన్యసించారు. ఉపవాస దీక్ష (రోజా) మనిషిలో అంతర్లీనంగానే కాకుండా సమాజ పరంగా ఏ రకమైన గుణాత్మక మార్పు తెచ్చి మానసిక పరివర్తనకు దోహదమౌతుందో వివరించారు. ఈ ఇఫ్తార్ సందర్భంలో పాఠశాల డైరెక్టర్ కే. లక్ష్మణ్ గౌడ్,శ్వేతా సింగ్,సారా మారియం,మానసిక నిపుణులు మసూద్ అలి ఖాన్ ,జలాలోద్దీన్ , ఖలీల్,నాయిం సిద్దికి,హఫీజ్ ముజాఫర్,హనీఫ్, ముంతాజ్ లతోపాటు - లుంబిని చిరంజీవు ల తల్లిదండ్రులు , లుంబిని చిరంజీవులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -జడ్చర్ల



దేశంలోనే అత్యంత ఎత్తైన బాబా సాహెబ్ డా,బి, ఆర్, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు దళితుల అభివృద్ధి కొరకు చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి. రైతు బంధు అధ్యక్షులు కొంగళి జంగయ్య,పార్టీ అధ్యక్షులు రఘుపతిరెడ్డి,కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, చైతన్య,నాగరాజు, సత్యం. శేఖర్, గోపాల్,పురుషోత్తం. కుర్మయ్య,రవి నాయక్, రఘు, పడమాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే మొదటి స్థానం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- మిడ్జిల్



భారతదేశంలో అభివృద్ధి చెందిందంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనతో తెలంగాణ రాష్ట్రమే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని దేశంలో ఆదర్శ గ్రామాలలో 19 గ్రామాలు తెలంగాణ లోనే ఎంపిక అయ్యాయని అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షమని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని భారతీయ రాష్ట్రపతిగా ఏర్పాటు చేయడంతో మొదటి బీపాముతో మిడ్జిల్ ఎంపీపీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు జడ్చర్ల నియోజకవర్గంలో 6 ఎంపీపీలు ఆరు జడ్పీటీసీలు ఉండగా 11 టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని మిడ్జిల్లో తక్కువ ఓట్లతో ఇద్దరు ఎంపీటీసీలు ఓటమి చెందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నిబంధనతో పని చేసిన నాయకుడి సుదర్శన్ ఎంపీపీ కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన నాయకుడిగా ఉంటే భవిష్యత్తులో ఎప్పుడైనా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. పది వస్తే వనిగి మణిగి ప్రజల కోసం పనిచేయాలని విర్రవీగితే ప్రజలే ఎన్నికలలో తీర్పు ఇస్తారని తెలిపారు. రైతుల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం అని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అంతకుముందుకు ఎంపీపీగా సుదర్శన్ ప్రమాణ స్వీకారం చేయడంతో కార్యకర్తలు భారీగా తరలివచ్చి డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సన్మానం చేశారు. జెడ్పిటిసి శశిరేఖ భర్త బాలు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్ని గ్రామాల ప్రజలు నూతన ఎంపీపీ సుదర్శన్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్లు యాదయ్య, జెడ్పిటిసి శశిరేఖ బాలు, టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు ఎల్లయ్య యాదవ్, శ్రీనివాసులు గుప్తా, జగన్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ శ్యాంసుందర్ రెడ్డి రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బి. ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు, ఉమ్మడి మండల అధ్యక్షులు గిరి నాయక్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, రాధిక వెంకట్ రెడ్డి, రాధిక ప్రతాపరెడ్డి, నారాయణరెడ్డి ,భాస్కర్, నాయకులు బాల్ రెడ్డి, రఫీ ,బీమ్ రాజ్ ,ఎల్లయ్య యాదవ్ ,బంగారు, నవీనాచారి, లక్ష్మణ్ నాయక్, మంగలి నరసింహ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ చేయాలి

నవతెలంగాణ- మిడ్జిల్

జూనియర్ పంచాయతీ కార్యద ర్శుల రెగ్యులరైజేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు ఘర్షణ నేటి వరకు రెగ్యులేషన్ చేయలేదని ఎమ్మెల్యేకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేస్తూ ఆదర్శ గ్రామాల ఎంపికకు ఎంతో క్రియాశీలకంగా పంచాయతీ కార్యదర్శులు పనిచేశారని తెలిపారు. గ్రామాలకు రాష్ట్ర,జాతీయ స్థాయిలో అవార్డు రావడానికి గ్రామంలో పంచాయతీ కార్యద ర్శులు ఎంతో జరిగిందని వారు తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తీసుకెళ్లి పంచా యతీ కార్యదర్శుల రెగ్యులేషన్ అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో సాయి లక్ష్మికి ఎంపీఓ అనురాధకు, వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శిల అధ్యక్షులు ఇమ్రాన్, సుదర్శన్, మధు కుమార్, వెంకటేష్, లాలు, శ్రీవాణి శైలజ, ప్రీతి, దేవి ,నరేష్, అక్షత్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పోన్ పోయిందా భయమొద్దు : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలు పోన్ పోయిందా భయపడొద్దని , పోలీస్ సహకారంతో వెతకడం సులభతరం అవుతుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ జిల్లా లోని పోలీస్ సిబ్బందికి సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్ట్రేషన్ అనే కొత్త పోర్టల్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరిస్తూ....ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అ మొబైల్ ఫోన్ పట్టుకోవడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని తెలిపారు. ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నామొబైల్ ఫోన్ పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి అర్థం చేసుకోండని తెలిపారు. పోయిన ఫోన్‌లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కొత్తగా టెలికాం డిపార్ట్మెంట్ కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ పోర్టల్ ను డిపార్ట్మెంట్ అఫ్ టెలికాం మరియు రాష్ట్ర స్థాయి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. టెలికాం శాఖా ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది తెలిపారు. ఇందుకోసం www.ceir.gov.in వెబ్ సైట్ లో లాగిన్ కావాలి. అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి పోయిన చరవాణి లోని నంబర్లు, ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి కోసం మరో చరవాణి నెంబర్ ఇవ్వాలన్నారు. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది. సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుందన్నారు. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. చరవాణి పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని అన్నారు.అదే విధంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎంఇఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, ఆదినారాయణ, జీ.వి.రమణ రెడ్డి, జిల్లా ఐటీ కోర్ టీం సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మిడ్జిల్ ఎంపీపీగా సుదర్శన్



నవతెలంగాణ - మిడ్జిల్

భారతదేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చడంతో మొట్టమొదటి మిడ్జిల్ మండల్ ఎంపీపీ సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీపీగా గెలిచిన కాంతమ్మ రాజీనామా చేయడంతో వాడియాల ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎంపీపీ నియామక పత్రాన్ని ఎలక్షన్ అధికారి మధుసూదన్ గౌడ్ అందజేశారు. అనంతరం ఎంపీపీ సుదర్శన్ తో ఎలక్షన్ అధికారి మధుసూదన్ గౌడ్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం శాలువా పూలమాలతో అధికారులు నూతన ఎంపీపీ సుదర్శన్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖ బాలు పీఎసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అంత్య క్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఇప్పటూరి చెన్నమ్మ (93) శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత దొండ్లపల్లి ఎంపీటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డికి తెలిపారు. వెంటనే వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపి అంత్యక్రియల ఖర్చులకు అభిమన్యు రెడ్డి 5,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువ సేన నాయకులు గ్రామ కోఆప్షన్ గ్రామ అధ్యక్షులు,డేవిడ్ సీనియర్ నాయకులు బాలకిషన్ జీ,గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్ సర్పంచ్ అలివేలు శ్రీనివాస్ నరేందర్ రెడ్డి, గ్రామ రైతు బంద్ అధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, ఉమ్మడి బాలానగర్ మండల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ,బీసీ సెల్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు జనిగేల శేఖర్ యాదవ్, అభిమన్యు యువ సేన మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, మాజీ గ్రామ అధ్యక్షులు ధరమోని బాలయ్య యాదవ్ 5వ వార్డు సభ్యులు గోర శ్రీనివాస్ గౌడ్, గ్రామ రైతు బంధు ప్రధాన కార్యదర్శి బండారి నర్సింహా జవాజీ శివ కుమార్ యాదవ్, సుంకు శ్రీకాంత్ ,ధరమోని శ్రీశైలం యాదవ్ కుర్మయ్య , గ్రామ అధ్యక్షులు ధరమోని మల్లేష్ యాదవ్ గణేష్ యాదవ్,ఊరడి మల్లేష్ ,రమేష్ లక్కాపాగా పవన్ రాము యాదవ్‌లి తదితరులు పాల్గొన్నారు



సీపీఆర్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలకు, డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఆర్ ట్రైనింగ్ అధికారి హరినాథ్ వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఆకస్మికంగా గుండె షాక్కు గురైనప్పుడు ఈ శిక్షణ పొందిన వారు ఉన్నట్లయితే గురైన వారిని కాపాడగలుగుతారని సీపీఆర్‌ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, తాసిల్దార్ పాండునాయక్, ఎంపీడీవో కథలప్ప, మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు శనివారం రెండో వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు కాల్వలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమీషనర్ రమేష్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు 2022-23 సన్నద్ధతపై శనివారం జిల్లా ఐ డీవోసీ ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. యాసంగిలో మొత్తం కొనుగోలు అంచనా 4 లక్షల టన్నులు, ఎగ్రేడ్ రూపాయలు 2060/-, సాధారణ రూపాయలు 2040/- గా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 244ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రణాళిక ప్రకారంగా దాన్యం కొనుగోలు



చేయాలన్నారు. జిల్లాలో ఏప్రిల్ మూడోవారం నుంచి వరికోతలు ప్రారంభమవుతాయని, యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు 1కోటి గన్ని బ్యాగులు అవసరమవుతాయని, ప్రస్తుతం 40లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్‌లు, గన్ని బ్యాగులు, తాగునీరు రవాణా సదుపాయం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఎస్‌వో సుదర్శన్, డీఎం కొండలరావు, అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆధార్ అనుసంధానం వేగవంతం చేయండి

నవతెలంగాణ - ఆత్మకూరు

పట్టణంలోనే మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని బూత్‌స్థాయి అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని తాసిల్దార్ సింధుజ అన్నారు. కొత్త ఓటర్లకోసం ఫారం 6,ఓటర్ల తొలగింపుకు 7, మార్పు చేర్పులకు ఫారం 8 వినియోగించుకో వాలలో తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరసిం హులు, జయమ్మ జూనియర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, రఘు, బీఎల్వోలు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలు మరువలేనివి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలు మరువలేనివని బీఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ నాగనమోని చెన్నరాములు అన్నారు. బీఎస్పీ 39వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు గణపురం కృష్ణ జండా ఎగరవేశారు. అనంతరం చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ.. అణగారిన జాతుల అభివృద్ధికోసం పోరాడి భారత రాజ్యాంగం అందించిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటిక కురుమయ్య, వంశీకృష్ణ ,మండ్ల మైబుస్, వాల్మీకి, అజయ్ ,గద్వాల రమేష్ ,కురుమూర్తి, గజరాజు, మధు, చింతకుంట మహేష్, కొండ సుదర్శన్ శెట్టి ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

నేడే స్టార్ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 సాయంత్రం 6:30 కు స్టార్ట్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్టు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లింమతపెద్దలు, ప్రజలు పాల్గొనాలని ఆమె తెలిపారు.

అంగన్వాడీలో పోషణ మాసం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం బెస్ట్ అవార్డులను జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం అందజేశారు మొదటి బెస్ట్ అవార్డుగా గాంధీనగర్ కు చెందిన యూకేజీ చదువుతున్న బాబుకు లభించింది అదేవిధంగా అంగన్వాడి టీచర్ జ్యోతి అవార్డు జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి ఎంపీపీ మెగా రెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు

మిషన్ వాత్సల్య స్కీమ్‌పై త్వరలో పూర్తి వివరాలు ప్రకటిస్తాం

నవ తెలంగాణ -వనపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మిషన్ వాత్సల్య స్కీం పై త్వరలోనే పూర్తి వివరాలు ప్రకటిస్తామని డిప్యూటీ జెడ్పి సీఈవో, డి డబ్ల్యూ, అడిషనల్ ఇంచార్జ్ ,రామ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ పథకము కేంద్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఈ స్కీం పై గైడ్లెన్స్ వచ్చాయని మూడు రోజుల లోపు ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి పూర్తి సమాచారంతో ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు.

రెండు బైకులు డి ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని చిమన్ గుంటుపల్లి జంగమయ్యపల్లి మధ్యలో శనివారం సుమారు ఎనిమిది గంటల సమయంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిమన్ గుంట పల్లెకు చెందిన మహేష్,బలిజపల్లికి చెందిన శ్రీకాంత్ ,ఎదురెదురుగా రెండు బైకులు వెళ్తూ ఢీ కొట్టుకున్నది. స్థానికులు అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ లో వనపర్తి ఆసుపత్రికి తీసుకొచ్చారు బలిజపల్లికి చెందిన శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ కు రెఫర్ చేశారు

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్‌లో1తరగతి ప్రవేశంకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ లో ఒకటవ తరగతి ప్రవేశం కొరకు 2023 -2024 సంవత్సరానికి గాను దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వనపర్తి జిల్లా అధికారి నుషిత తెలిపారు. దరఖాస్తు దారుణ యొక్క పుట్టిన తేదీ 01/01/ 2017 నుండి 31 /12 /2017 మధ్యలో జన్మించి ఉండాలి. పుట్టిన తేదీ ధృవపత్రం మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ బోర్డు తాహశిల్దార్ ధృవీకరింపబడి ఉండవలెనని దరఖాస్తు తో పాటు ఆదాయ ధ్రువపత్రం పట్టణ పరిధిలో 2 లక్షల లోపు గ్రామీణ పరిధిలో ఒక లక్ష యాభై వేల లోపు ఉండాలన్నారు. ధ్రువీకరణ పత్రం మీ సేవ ద్వారా పొందినది ఉండవలెను ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్సును జతపరచాలన్నారు. దరఖాస్తులను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం వనపర్తి జిల్లా ఐడిఓసి రూమ్ నెంబర్ 114 లో తేదీ 1/05/ 2023 నుండి 4/ 5/ 2023 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని ఆమె తెలిపారు.

మోహన్ యాదవ్‌కు ఘన సన్మానం

నవలెంగాణ -వనపర్తి రూరల్

అట్టడుగు వర్గాల నుండి జగత్ పల్లి మాజీ సర్పంచ్ యాదవ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్ వనపర్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎన్నికైన సందర్భంగా శనివారం కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ సర్పంచ్ నిండు మండల నాయకులుగా వనపర్తి నియోజకవర్గం నాయకునిగా ఎదిగి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు అయిన తర్వాత ఇప్పుడు అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కావడం అభినందినియమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీనియర్ న్యాయవాది నగేష్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు జానంపేట రాములు మెంటపల్లి రాములు, సిపిఐ కార్యదర్శి రమేష్, వైయస్సార్ టీడీపీ యువత అధ్యక్షులు బొడ్డుపల్లి సతీష్ ,ఎరుకల సంఘం ఉపాధ్యక్షుడు ఎల్లయ్య ,యాదవ సంఘం రాములు, పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలను ఎదుర్కోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- వనపర్తి

బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎదుర్కోవాలని సీపీఎం సీనియర్ నాయకులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అడ్వకేట్ వి నాగేశ్వర్ అన్నారు. అమరజీవి ఈ. ఆశీర్వాదం వర్ధంతి సందర్భంగా ఆశీర్వాదం స్థూపం వద్దకు వెళ్లిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పుట్టాంజనేయులు, పట్టణ కార్యదర్శి డి కురుమయ్య సీపీఎం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ వి.నాగేశ్వర్, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామ్రేడు ఈ ఆశీర్వాదం విద్యార్థి దశనుంచే ఎస్ఎఫ్ఐలో మొట్టమొదటి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారన్నారు. 1972లో సీపీఎం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్టీని నిర్మాణం చేశారని తెలిపారు. ఈ ఆశీర్వాదం సీపీఎం సీనియర్ నాయకులుగా వనపర్తి పట్టణ ఉద్యమనిర్మాతగా ఉన్నారని, చనిపోయేదాకా ఆశీర్వాదం పార్టీ కోసం పని చేశారని గుర్తు చేశారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే



కామ్రేడ్ ఈ. ఆశీర్వాదంకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి బాలరాజు, రాబర్ట్, జి బాలస్వామి, రమేషు, పరమేశ్వర చారి, నందిమల్ల రాములు, గోపాలకృష్ణ, పుల్లయ్య సాయిలీల, మద్దిలేటి, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



నవతెలంగాణ -వనపర్తి రూరల్

అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి అగ్నిప్రమాదంలో జరగకుండా నివారించుకోవచ్చు అని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా శనివారం వనపర్తి బస్టాండ్‌లో ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వారు ప్రజలకు వివరించారు ఈ కార్యక్ర మంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఎల్ఎఫ్ నరసింహారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఎఫ్ఎం బాలకొండ పాల్గొన్నారు

ఆత్మకూరు: పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఫైర్‌స్టేషన్‌కి సంబంధించిన సిబ్బంది అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండ్‌లో ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణ చర్యలు గురించి, ప్రయోగాత్మకంగా వివరించారు. అలాగే డి,మార్ట్ నందు, వివిధ షాపులలో, శ్రీరామ్ నగర్ రైల్వే స్టేషన్, పోలీస్ స్టేషన్, రైళ్లలో ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జే. శ్రీనివాసరావు, సిబ్బంది నరేష్‌గౌడ్, టి సందీప్‌రెడ్డి, కే నరసింహారెడ్డి, వెంకటనరసయ్య పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు నీడ కల్పించాలి

నవతెలంగాణ- వనపర్తి

ఉపాధి కూలీలు పనిచేసే దగ్గర టెంట్లు వేసి నీడ కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలో ఉపాధి కూలీలకు పనిచేసే ప్రాంతాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేసే దగ్గర కూలీలకు వడదెబ్బలు తగలకుండా పనుల దగ్గర టెంట్లు వేసీ నీడ కల్పించాలన్నారు. ఎండ తీవ్రంగా ఉన్న దృష్టా, ప్రతి కూలిమనిషికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ప్రతి జాబ్ కార్డు కు 100.నుంచి 200 రోజులకు పనిదినాలు పెంచాలన్నారు. రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలన్నారు. మంచి నీళ్ళు ఇవ్వాలని తదితర డిమాండ్‌లతో ప్లే కార్డులతో నిరసన తెలియజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు నరసింహ, శ్రవంతి, చెన్ రాయుడు, కవిత, చెన్నమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



క్రమబద్ధీకరణ చేయాలని 28 నుంచి సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నాలుగేళ్లుగా శిక్షణలోనే ఉంటూ గ్రామాల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్రమబద్ధీకరణ కోసం 28 నుంచి పోరుబాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్ చంద్రశేఖర్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో 441 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రభుత్వం నిర్వహించిన నెగటివ్ మార్కుల పరీక్షలు రాసి ఉద్యోగం సంపాదించిన ప్రభుత్వం బద్ధత కల్పించడంలో న్యాయం చేయడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదట మూడు సంవత్సరాలు శిక్షణ కాలం నిర్ణయించినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు మరో ఏడాది పెంచుతూ జీతం పెంచుతున్నట్లు ప్రకటించారు. అనేకసార్లు ఎమ్మెల్యేలకు మంత్రులకు అధికారులకు క్రమబద్ధీకరించాలని వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా సెప్టెంబర్ ఒకటి నుండి అందరిని క్రమబద్ధీకరిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని వారు తెలిపారు. గత 12వ తేదీ నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలబడలేదని వారు అన్నరు. గ్రామాల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న గుర్తింపు అవార్డులను చూసి అయిన మా సేవలను గుర్తించి మమ్ములను క్రమబద్ధీకరించాలని వారు కోరుతున్నారు. సోమవారం నుండి దశలవారీగా నిరసన తెలిపేందుకు సిద్ధం అవుతున్నారు.

ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతున్న పాలకులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్న పాలకులను ప్రశ్నించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ అన్నారు. శనివారం రెండో రోజు సిపిఐ ప్రజా పోరు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓట్ చేసి గెలిపించి గద్దెనెక్కిచ్చిన ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా పాలకులు అంకెల గారడి బడ్జెట్ తో మాయ మాటలు చెబుతూ మభ్యపెట్టే మత్లబ్ విధానాలు అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపట్టిన ఇంటింటికి సిపిఐ ప్రజా పోరు పాదయాత్ర చాలా ఉత్సాహ



భరితంగా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని లక్ష్మీ నగర్ పద్మావతి కాలనీతో పాటు పలు కాలనీలలో పర్యటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమానికి తూట్లు పొడిచే నయవంచక విధానాలు సస్తి పలకాలని కోరారు. దేశంలో నరేంద్రమోడీ ప్రభుత్వం బరితెగించి నిత్య జీవిత అవసరాల వస్తువుల ధరలు పెంచుతూ అడ్డు అదుపు లేకుండా పేదలపై భారాల మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోగా ఉచిత పథకాలు దేశానికి ప్రమాదం అనే స్థాయిలో విష ప్రచారం చేస్తూ ప్రజల సంక్షేమ పథకాలను రద్దుచేసే కుట్రలకు కేంద్ర ప్రభుత్వం దిగుతుందని మండిపడ్డారు. నిజంగా దేశంపై మోడీ సర్కార్ కు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం అండతో దేశ సంపదను లోటు చేసిన ఆదానీ అంబానీ విజయ్ మాల్యా నీరవ్ మోడి లాంటి ఆర్థిక నేరగాళ్ల ఆస్తులను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు. ధనవంతులకు రాయితీలు ఇస్తూ పేదల సంక్షేమానికి ఖర్చు చేసే నిధుల్లో కోతలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్స్ కొత్తవి మంజూరు చేయాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకం రామ్మోహన్ సిపిఐ మహబూబ్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్, సిపిఐ జిల్లా నాయకులు ప్రసాద్, సంతోష్, కృష్ణయ్య చారీ భాగ్యలక్ష్మి రమణ గోపాల్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ చాలా గొప్పది : డీఎస్పీ



నవ తెలంగాణ - వనపర్తి

సమాజానికి సేవ చేయడం చాలా గొప్ప విషయమని, ఎంతో మంచి మనసున్న వ్యక్తులే సమాజ సేవకు శ్రీకారం చుడతారని వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ప్రేమ్ టైలర్ మన్యం అతి తక్కువ ధరకే పంపిణీ చేస్తున్న హెల్మెట్ల ప్రధానోత్సవాన్ని డిఎస్పి ప్రారంభించి అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టైలర్ మన్యం గురించి డిఎస్పీ మాట్లాడుతూ నానమోని మన్యం తనకు వచ్చిన ఆదాయంలోంచి సమాజ సేవకు ఇతరుల బాగు కోసం పాటుపడుతున్నారని కితావిచ్చారు. తన కుటుంబ స్వలాభం కోసం కాకుండా శ్రమ కోర్చి పనిచేస్తూనే ఇతరులకు సహాయ పడాలని సదుద్దేశంతో హెల్మెట్ల బహుకరణకు సిద్ధపడడం గొప్ప విషయం అన్నారు. తన కస్టమర్లు అందరూ తమ కుటుంబాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో హెల్మెట్లను బహూకరిస్తున్నట్టు చెప్పారని, అందుకోసమే అతని విన్నపాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి వచ్చానని డిఎస్పి చెప్పారు. సమాజ సేవలో ముందుండే పోలీసుల బాధ్యతలను గుర్తు చేస్తూ, తన శక్తి మేరకు ఇతరులకు సహాయం చేయడం అందరికీ సాధ్యం కాదన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు మన్యం మునుముందు ఇంకా చేపట్టాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. మన్యం ను ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో టైలర్లు శ్రీనివాసచారి, నాగరాజు, ఎండి నహీం స్వామి, ఎండి బాలమియా, విష్ణు యాదవ్, బీసన్న, కావేరి, ప్రియాంక, ఏసు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకులపై సమావేశం

నవ తెలంగాణ- ఆత్మకూరు

మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మండల పరిధిలోని వివిధ మసీదు మత పెద్దలతో తాసిల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను మండలానికి 250 వచ్చినవని కలెక్టర్ ఆదేనుసారం ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ మసీదు మత పెద్దలతో ఏ గ్రామానికి ఎన్ని ఇవ్వాలి అని చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చాణిక్య ఆర్ఐ నరసింహులు, జయమ్మ, వివిధ మసీదు మత పెద్దలు జియహు రహిమాన్, వహీద్, జంషీర్, రఫీక్, షబ్బీర్, మహమూద్‌తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవ తెలంగాణ- ఆత్మకూరు

మండల పరిధిలోని గుంట్టిపల్లిలో శనివారం పోలీస్‌శాఖవారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎవరైనా ఫోన్ చేసి అకౌంట్ నెంబర్, లేదా ఓటీపీ చెప్పమని అడిగితే ఎవరికి చెప్పవద్దని, అలాగే చిన్నపిల్లలకు బైకులు నడపడానికి ఇవ్వవద్దని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని తదితర అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బీచుపల్లి, సిబ్బంది గ్రామ సర్పంచ్ సుజాతప్రకాష్, వార్డ్‌మెంబర్లు, వీఆర్ఏ మహదేవ్ పాల్గొన్నారు.

వేసవి సెలవులలో దొంగతనాల నివారణకు సూచనలు

- ఎస్పీ కె నరసింహ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వేసవి సెలవుల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున పోలీస్ శాఖ తరఫున ప్రజలకు పలు సూచనలు చేస్తున్నట్లు ఎస్పీ కే నరసింహ తెలిపారు. ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్ల లో భద్రపర్చుకోండి లేనిచో మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని తెలిపారు. సెలవులలో బయటకు వెళు న్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్‌ను ఏర్పాటుచేసుకోవడం మంచిద న్నా రు. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం గల తాళం అమర్చుకోవడం, తాళం వేసి ఊరికి వెళ్లవల్సి వస్తే స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇవ్వండి లేదా 100 నంబర్‌ను సంప్రదించాలన్నారు. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్లు, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూసుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
ఆదివారం 16 ఏప్రిల్ 2023

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



ఊట్కూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు అచ్యుతానంద, అమర్నాథ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కాళప్పకు సమ్మెనోటీస్ ఇచ్చారు. ఈ వారు మాట్లాడుతూ.. నాలు గేళ్ల ప్రొఫెషనల్ పీరియడ్ పూర్తి చేసుకున్నందున పంచాయతీ కార్యదర్శులకు వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల ప్రొఫెషనల్ విధుల్లో చేరిన తమకు ప్రభుత్వం జీవో నెంబర్ 26తో మరో ఏడాది పెంచుతూ త్వరలో జారీ చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 12నాటికి నాలుగేళ్ల పూర్తిచేసుకున్నామని ప్రభుత్వం ఇప్పటికైనా డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ నెల 28 వరకు ప్రభుత్వం తరపున ఎటువంటి స్పందన లేకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్య దర్శులు అచ్యుతానంద, అమర్నాథ్ గౌడ్, శివలీల, సాయి, సుమలత, శివానంద్, మాధవి, నరహరి, మంజుల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి: గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మెకు సిద్ధమవుతున్నట్లు పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నాయకులు పంచాయతీ కార్యదర్శుల యూనియన్ నాయకులు మానవపాడు మండలకేంద్రంలోని మండల అధికారికి వినతి పత్రాన్ని అందించారు. శనివారం గ్రామపంచాయతీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తరలివెళ్లి అధికారులకు సమ్మెనోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరేందర్ రెడ్డి, భాష, మంజుల పాల్గొన్నారు.

వంగూరు: ఇప్పటివరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వీధులు నిర్వహిస్తూ నాలుగు సంవత్సరాలు దాటినా కూడా క్రమబద్ధీకరణ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని జూని యర్ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి జూనియర్ కార్యదర్శులను పర్మనెంట్ చేయాలని స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, అల్లాజీరాజు, ఆది, బాబా తదితరులు ఉన్నారు.

చలో అచ్చంపేటను జయప్రదం చేయండి

- ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి కాసిం

అచ్చంపేట: మన్ననూరు గురుకుల పాఠశాలలో మృతిచెందిన నిఖితది ఆత్మహత్య కాదని హత్య.. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, కులసంఘాలు, వి ద్యార్థిసంఘాల సంయుక్తంగా పిలుపునిచ్చిన ఏప్రిల్ 16న ...

నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టుల పంపిణీ

బిజినేపల్లి: మండల కేంద్రంలోని శనివారం ఉర్దూగర్ షాదిఖాన వద్ద నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులను ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగన మోని కురుమయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ముస్లింలు అందరూ అందిపుచ్చుకోవాలని, రాబోయే కాలంలో ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. దేశం మొత్తంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మైనార్టీలకోసం షాదిముబారక్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు, మైనార్టీల విదేశీ ఉన్నత విద్యా గురించి స్కాలర్షిప్లు ఇలా వివిధ సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ చీర్ల బాలస్వామి, మండల కో -ఆప్షన్ నెంబర్ జాంగిర్, మండల ఆర్ఐ బాలరాజు, ముస్లిం సంఘం అధ్యక్షుడు తాజోద్దీన్, వైస్ ప్రెసిడెంట్ అమీర్, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాలనరసింహ

నవతెలంగాణ- తెలకపల్లి

సీపీఐ జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాలనరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తెలకపల్లి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం విధానాలతో దేశంలో వివిధరంగాల్లో ప్రభుత్వరంగ సంస్థలను, ప్రైవేట్ వ్యక్తులకు అమ్మకాల ద్వారా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు ఆదానీ, అంబానిలకి దేశ సంపదను అమ్ముతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం పెంచుతున్నాడని వారు విమర్శించారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ వంటగ్యాస్ అన్ని రకాల నిత్యవసరాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని అన్నారు. ఎరువులు, పురుగుల మందులధరలు ఎన్నడు లేనివిధంగా పెరిగి వ్యవసాయ కార్పొరేటీకరణ లాంటి చర్యలకు పాల్పడుతూ రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా రైతులకు అన్యాయం జరుగుచున్నదని అన్నారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లడబ్బును వెనక్కు తీసుకొచ్చి ప్రతి వ్యక్తి ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పన, ప్రతి ఒక్కరికీ సొంతం ఇల్లు ఆదాయం రెట్టింపు లాంటి వాగ్దానాలు నీటి మూటలుగా మిగిలిపోయావని ఆయన మండిపడ్డారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం అలుపెరుగని పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయుటకు ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని ఈ నెల 17న తెలకపల్లి మండల కేంద్రంలో నిర్వహించే సీపీఐ జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని వారు కోరా రు. ఈ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ అవినీతి అన్యాయాలను ఆదాని అంబానీ దోపిడీ విధానాన్ని ప్రజలకు చేరవేస్తామని వారు తెలిపారు ఈ జన చైతన్యయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ కె నారాయణ హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవులుగౌడ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బాలమురళి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శంకర్ గౌడ్, తెలకపల్లి మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశమోని ఆంజనేయులు, పెద్దపల్లి సీపీఐ నాయకులు బిచ్చయ్య, శ్రీను పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి భూమిపూజ

మల్దకల్: మండలం పరిధిలోని , మంగంపేటలో కమ్యూనిటీ హాల్స్ (ఫంక్షన్ హాల్స్) నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్ల కృష్ణమెహన్‌రెడ్డిహాజరయ్యారు. ఎమ్మెల్యేకు సర్పంచ్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేచేతుల మీదుగా కమ్యూనిటీ హాల్ నిర్మాణా నికి భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమంకోసం వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల లబ్ది పొందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్‌తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకొని ప్రతి గ్రామంలోని పేద ప్రజలు వివాహ, శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభా కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, సర్పంచ్ వీరాంజనేయులు, ఎంపీటీసీ గోపా ల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటన్న, కో-ఆప్షన్ నెంబర్ రమేష్‌నాయుడు, తూమ్ కృష్ణారెడ్డి, అజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, నారాయణ, ఆంజనేయులు, నరేందర్ పాల్గొన్నారు.

25 నుంచి ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు

ధరూర్: తెలంగాణ ఓపెన్ స్కూల్‌సొసైటీ నిర్వహించే పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబం ధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌హాలులో డీఈవో, ఇంటర్మీడియట్ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ.. జిల్లాలో ఏప్రిల్ 25 నుంచి మే ...

అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ -ధరూర్

జిల్లాలో రెండు పడకల ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవతవకలు జరుగకుండా ...



జాతీయ 7వ మహాసభలను జయప్రదం చేయండి



20 కిలోల నల్లబెల్లం పట్టిక స్వాధీనం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఘనంగా సీఎం రెడ్డి జన్మదిన వేడుకలు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ పోటీల్లో రాణించాలి

ఉపాధి పనుల పరిశీలన

నేడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

17న ప్రజానాట్యమండలి కళాకారుల సమ్మేళనం

గెలుపొందిన వారికి బహుమతుల అందజేత

రాబోయే రోజుల్లో నడిగడ్డలో బహుజన రాజ్యం

ఆలయ పునర్నిర్మాణానికి రూ. పది లక్షల విరాళం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

గ్రామ సింహాల పరుగు పందెం ప్రారంభం

అగ్నిమాపక నివారణపై అవగాహన



... ఏప్రిల్ 14 నుంచి జిల్లాలో అగ్నిమాపక శాఖ ద్వారా ... పక వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్థ... లో అగ్నిమాపక నివారణను ప్రయోగాత్మక ప్రదర్శన ... అగ్ని రాజుకుంటే ఏ విధంగా నష్ట నివారణ చేపట్టాలి, ...గా అదుపులోకి తీసుకోవాలో ప్రదర్శన రూపంలో ...ల్పించారు.

ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోండి

చలివేంద్రం ప్రారంభం



సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రతి దళితుడికి దళిత బంధు పథకాన్ని ఇవ్వాలి



IN THE COURT OF THE Honble NGKL
Junior Civil Judge AT:
NAGARKURNOOL
O.S.No. 141 OF 2023

Between:
Dasari Niranjan
......plaintiff

AND

To.Whomsoever it may concern
...Defendants

TO,whomsoever it may concern
summons (u or 5 R 20 of CPC)

Whereas has above named plaintiff has filed suit for Declaration that the plaintiff is II Class legal heirs of deceased dShanthaiah s/o Dasari Narasimha of Thudukurthy village of Nagar kurnool Mandal The above said case is posted on 18.04. 2023 if any person or persons having any objections or any counter claims,may appear before the above court on the above mentioned date at 10.30 AM.either personally or through Advocate and may submit their objections or claims,if any, failing which the case will be decided on merits.

//By Order Of The Court //

Sd/-
M.Srinivas Gupta,
ADVOCATE,
V.Bangaraiah Goud
ADVOCATE,
Nagar kurnool-509209.
Cell No.9440545617